# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 29 డిసెంబర్ 2024


## ధనుర్మాసంలో శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ , డిసెంబర్ 28, ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి విశేష చార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి నాలుగవ శనివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేంకటేశ్వర స్వామి వంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి, పాపిశెట్టివీరాంజనేయులు, సతీమణి రాజేశ్వరి, యాదాళ్ల నాగేశ్వరరావు సతీమణి కుమారి, చెవ్వల వెంకటేశ్వర్లు, సతీమణి నాగమణిలతో పాటు ప్రత్యేక ఉభయదాతలుగా బొమ్మిడాయల ఆదినారాయణ, సతీమణిసౌజన్య తదితర కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వి.వి.రమణ, మేనేజర్ రమణలు పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని కలిసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్

రాయచోటి డిసెంబర్ 28 ప్రభాత వార్త



రాయచోటి లోని స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం మధ్యాహ్నం రాయచోటికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అనంతరం కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జోహార్ బాబును పరామర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆదేవిధంగా ఎంపీడీవో పై దాడి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. అదేవిధంగా గాలివీడులో నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి సమావేశం తో పాటు కలెక్టర్ పాల్గొని పలు విషయాలపై పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎంపిడిఓపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం...!

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్

కడప, డిసెంబర్ 28, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో సీఏ జవహర్ బాబుపై దాడి ఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని.. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పీఆర్ ఆర్డీ, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన దాడి ఘటనలో గాయపడి ప్రస్తుతం కడప రిమ్స్ జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో సీఏ జవహర్ బాబును.. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత ఎంపిడివో ఆరోగ్య పరిస్థితిని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎంపిడివో కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎంపిడివో సీఏ జవహర్ బాబుపై జరిగిన దాడిని అప్రజాస్వామిక చర్యగా పరిగణిస్తున్నామని, ఎన్డీయే ప్రభుత్వంలో ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు తావువ్వబోమన్నారు. బాధిత ఎంపీడీవోకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యాధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. దాడి ఘటనలకు సంబంధించి.. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాల పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు డా.శ్రీధర్ చెరుకూరి, చామకూరి శ్రీధర్, ఉమ్మడి జిల్లాల ఎస్పీ విద్యాసాగర్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### జగన్ అవినీతి వల్లె

# విద్యుత్ భారాలు 1,29,000 కోట్లు

**వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనూ, పార్టీలోనూ స్పందన లేదు**

**పార్టి ఉనికి కోసమే వైసీపీ డ్రామాలాడుతోంది**

**రాష్టానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడు చేయలేదు**

**జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు వ్యవస్థ అస్తవ్యస్తం అయింది**

**జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు.**

**రవాణా శాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి డిసెంబర్ 28 ప్రభాతవార్త



2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని, జగన్ అవినీతి వల్లె విద్యుత్ భారాలు 1,29,000 కోట్లు చేరాయని రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని...కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి చేసిన పెద్ద పొరపాటు పీపీఏలను రద్దు చేయడమని, పీపీఏల రద్దు కారణంగా 8 వేల మెగావాట్ల వరకు విద్యుత్ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటు కు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తిపోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్కు నాసిరకం బొగ్గును సరఫరా చేశారని, నాలుగు లక్షల టన్నులు కృష్ణపట్నం ప్లాంట్ కోసం కొనుగోలు చేస్తే.. దానిలో లక్ష టన్నులు నాసిరకం కొనుగోలు చేశారని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు సంబంధించిన వారిపై విచారణకు ఆదేశిస్తామని తేల్చి చెప్పారు. విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్ను ఘనంగా సన్మానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కార్యకర్తలే తిరగబడే పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్, పలుమార్లు బస్సు చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్లు మేర అప్పులు చేశారని విమర్శించారు. జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

# నలుగురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం





పులివెందుల, డిసెంబరు 28, ప్రభాతవార్త :

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. శుక్రవారం రాత్రి సింహాద్రిపురం మండలం దిద్దెకుంట గ్రామానికి చెందిన రైతు నాగేంద్ర తన భార్య పిల్లలను హతమార్చి తానూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై శనివారం పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యులను కలెక్టర్ పరామర్శించారు. ఈ సంఘటనకు గల కారణాలను పులివెందుల డిఎస్పి మురళి నాయక్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నష్టం రావడం అలాగే గత నాలుగు సంవత్సరాలుగా విపరీతంగా అప్పులు చేయడం వలన సంఘటన జరిగినట్లు తెలుస్తోందని తెలిపారు. కారణం ఏదైనా ఒకే కుటుంబంలో నలుగురు కుటుంబ సభ్యులు బలవన్మరణం చెందడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. పోలీసులు విచారణ చేస్తున్నారని, విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసే విషయమై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# చిన్నేరు ప్రాజెక్టు వద్ద స్కూలు విద్యార్థుల ఆటో బోల్తా

తంబళ్లపల్లె, డిసెంబరు 28, ప్రభాతవార్త:





పాఠశాలకు విద్యార్థులను తరలించే ఆటో బోల్తా పడి 8 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలై ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మదనపల్లెకు తరలించిన విషాధకర ఘటన తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లెకు చెందిన రెడ్డిశేఖర్ నాయుడు తన ఆటోతో ప్రతి రోజు తంబళ్లపల్లెకు సమీపంలోని మోడల్ స్కూలు నుంచి విద్యార్థులను గుండ్లపల్లె పంచాయతీలోని పలు గ్రామాల పాఠశాలలకు తీసుకెళ్లేవాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం విద్యార్థులను మోడల్ స్కూలు నుంచి గుండ్లపల్లికి వెళ్తూ మార్గమధ్యలో చిన్నేరు ప్రాజెక్టు వంతెన వద్ద మద్యం మత్తులో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సైడు కాలువలోకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో గుండ్లపల్లి పంచాయతీ సర్పంచ్ మౌలాలి కుమారుడు మహ్మద్ నవీద్(11), లిఖిత్(14), అఖిల్కుమార్రెడ్డి, హర్షిత, పూర్ణిమ, యస్మిత్, మౌనిక, గుండ్లపల్లెకు చెందిన లాస్యలు తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన తంబళ్లపల్లె సీహెచ్సీకి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించి తీవ్రంగా గాయపడిన మహ్మద్ నవీద్, లిఖిత్లను మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ విద్యార్థులను తరలించే సమయంలో మద్యం సేవించి డ్రైవింగ్ చేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థుల ప్రమాద విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తంబళ్లపల్లె ఆసుపత్రికి తరలిరావడంతో ఆసుపత్రి ప్రాంగణం ఆర్తనాదాలతో మారుమోగింది. మండల కేంద్రంలో ఆటో నిర్వాహకులు పట్టపగలే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శనేశ్వరస్వామివారికి మహాతైలాభిషేకం

వాల్మీకిపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణ పడమర పొలిమేర్లలోని ధర్మపథంలో వెలసిన శ్రీ శనేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం శనిత్రయోదశి రోజును పురస్కరించుకుని ప్రదోశకాలంలో శనేశ్వరస్వామి వారికి వేదపండితుల మంత్రాల మధ్య మహా తైలాభిషేకం నిర్వహించారు. అంతకు మునుపు ఉదయం నుంచి స్వామివారికి జల, క్షీర, పసుపుతో అభిషేకం నిర్వహించిన అనంతరం పంచామృతాభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనిదోశం ఉన్న భక్తులు శని మహాత్మునికి విశేష పూజలు నిర్వహించారు. ఏలినాటి శని, అష్టమ, అర్ధాష్టక, వక్ర, కంటక, జన్మ శని తదితర దోష నివారణ పూజలను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శనేశ్వరస్వామివారికి విశేషపూజలు నిర్వహించి, దోష నివారణ పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, రాజుస్వామి, అభిరామ్స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొలతల క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా వేలం పాట

పెండ్లిమర్రి, డిసెంబరు 28, ప్రభాతవార్త:



పొలతల క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం వేలం పాట నిర్వహించారు. తలనీలాలకు వేలం పాట వాయిదా పడగా టెంకాయల విక్రయాలు మహాశివరాత్రి 4 రోజులకు సి.కె.దిన్నె రాజశేఖర్రెడ్డి రూ.2.85లక్షలకు దక్కించుకున్నారు. విది దినములు ఒక సంవత్సరం టెంకాయలు విక్రయం వేలురుపాడు బాలరాజరెడ్డి రూ.6.92 లక్షలుకు టోల్ గేటు మహా శివరాత్రి (4 రోజులు) శ్రీనివాసులురెడ్డి రూ.2.20లక్షలుకు పాటలో దక్కించుకున్నారు. టోలుగేటు ఒక సంవత్సరం వసూలు చేయుటకు మల్లికార్జునరెడ్డి రూ.3.25లక్షలకు, కొబ్బరి గిన్నెలు సేకరించుకునే హక్కు ఒక సంవత్సరం రామకృష్ణ రూ.11.15లక్షలకు స్వామి, అమ్మవార్లు భక్తులు సమర్పించు వస్త్రముల వేలం చిన్నరెడ్డయ్య రూ.34వేలకు, గోవుల పేడ సేకరించుకొనే హక్కు సుబ్బారెడ్డి రూ.36వేలకు పాటలో దక్కించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు భక్తులు సమర్పించు బియ్యం, బేడలు సి.చిన్నరెడ్డయ్య రూ.36వేలకు పాట పాడారు. దేవుని పటాలు విక్రయించుకునేందుకు రాఘవరెడ్డి రూ.58వేలకు దక్కించుకోవడం జరిగింది.

## సైన్స్ పట్ల విధ్యార్థులకు అవగాహణ

దువ్వూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



విధ్యార్థి దశ నుంచే విధ్యార్థులలో సైన్స్ పై ఆసక్తి కలిగించి గొప్పవారిగా తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ అన్నారు. శనివారం దువ్వూరులోని జిల్ల పరిషత్ హైస్కూల్ నందు మండల స్థాయి విద్యా వైజ్ఞాణిక ప్రదర్శణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పై ప్రధాన ఉద్దేశం శాస్త్రీయ దృక్పతంతో విధ్యార్థి దశ నుంచే కొత్త కొత్త విధానాలు కనుగోవాలని, శాస్త్రీయ రంగంపై విధ్యార్థులలో అవగాహణ కల్గించి మంచి శాస్త్రవేత్తలుగా తయారు చేయడం దీని ఉద్దేశం అన్నారు. ఈ వైజ్ఞాణిక ప్రదర్శణలో టీచర్స్, ప్రాజెక్ట్ నందు పుల్లారెడ్డి పేట కస్తూరిబా పాఠశాలకు చెందిన అరుణమ్మ విధ్యార్థి ఇండిమెంట్ ప్రాజెక్ట్ నందు దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్కు చెందిన శశికల, అలాగే విధ్యార్థుల గ్రూప్ ప్రాజెక్ట్ నందు కస్తూరిబా పాఠశాలకు చెందిన సఫియా, గురుధరణిలు తమ ప్రదర్శణలు నిర్వహించారు. వీరికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ జర్రి గురుశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓపై దాడి పట్ల ఉద్యోగులు నిరసనలు

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



జిల్లాలోని గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓపై జరిగిన దాడికి నిరసిస్తూ శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. భోజన విరామ సమయంలో ఎంపిడిఓ, ఈఓ, పంచాయితీరాజ్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది నిరసన తెలియజేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాట తప్పారు

**విద్యను కార్పొరేట్ పరంచేస్తే ఖబడ్దార్**

**ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో వక్తుల పిలుపు**




మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

బిజెపి అధికారంలోకి రాగానే రెండుకోట్లు ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్న ప్రధాని నరేంద్రమోడీ గద్దెనెక్కిన వెంటనే నిరుద్యోగులను తీవ్రంగా మెసాగించిందని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. విద్యాపరిరక్షణ చేపట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేవరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తుందని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో జిల్లా మహాసభను నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నరసింహా ఆధ్వర్యంలో జ్ఞానదయ మైదానం నుంచి సభా ప్రాంగణం జీఆర్టి పాఠశాల వరకు ర్యాలీగా వెళ్ళారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ విద్యను ప్రభుత్వం కార్పొరేట్ పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తోందని దీంతోపేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. విద్యను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అయితే ప్రభుత్వాలు మాత్రం విద్యను ప్రైవేటుపరం చేయడానికి కార్పొరేట్ వక్తలైన అంబానీ, అదానీలకు దోచిపెటేట ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యాహక్కుల సాధనం కోసం ఎస్ఎఫ్ఐ పోరుబాట సాగిస్తుందని ఇందుకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. కళాశాలలో, ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరబడ్డాయని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం రద్దు చేశ్మారని, ఫీజు రీయంబర్స్మెంటు ఇవ్వకుండా విద్యార్థులు జీవితాలతో చెలగాట మాడుతున్నారని మండిపడ్డారు. విద్యారంగంలో సమూల మార్పులు చేసి కార్పోరేట్ వ్యవస్థ లేకుండా ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరమేష్, చిత్తూరు ఉమ్మడి జిల్లాల సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ హరినాథ్శర్మ, యూటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుధాకర్నాయుడు, రవిప్రకాష్, విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, పాల్గొన్నారు.



## గాలివీడు ఎంపీడీఓపై దాడి దారుణం

పీలేరు డిసెంబర్ 28 ప్రభాతవార్త ః
అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి చేసిన మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేసారు. పీలేరు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, ఆత్మహత్య యత్నం నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల నారాయణ, రాయలసీమ రీజనల్ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు, అన్నారు. సుదర్శన్ రెడ్డి ఎంపీపీ సభా భవనం లో ఉండడానికి ఏ విధమైన హర్హత లేదని అలాంటి వ్యక్తి దాడి చేయడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నక్కా వెంకటరమణ, రమణ ఊటుపల్లి, రమణ, గుజ్జుల లోకానాదం, మల్లేపల్లి చంద్రయ్య, గుర్రం రామకృష్ణ, పల్లెం నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలనకు ప్రారంభం కానీ సమావేశం

### అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఫైర్

పులివెందుల, డిసెంబరు 28, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపల్ పాలక మండలి, అధికారులు శనివారం ఏర్పాటుచేసిన కౌన్సిల్ సమావేశానికి సమయానికి రాకపోవడం, కౌన్సిలర్లు కూడా సమయానికి హాజరు కాకపోవడం పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించనందుకు నిరసనగా మున్సిపల్ కార్యాలయ భవనం ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇష్టాను సారం పాలక మండలి సమావేశాన్ని ఇష్టమైన సమయంలో జరపుకోవడం పద్ధతి కాదన్నారు. అందుకే పాలక మండలి, అధికారుల నిర్లక్ష్యం పట్ల బాయ్ కాట్ చేయడం జరిగిందనీ మున్సిపల్ సర్వసభ్య సమావేశం అంటే మున్సిపాలిటీలో ఉండే సమస్యల పైన మరియు అభివృద్ధి ప్రణాళికలు చర్చించాల్సిన అవసరం ఉంటుందని, కానీ బాధ్యతగల అధికారులు, కౌన్సిలర్లు సమయపాలన పాటించకపోతే ఈ మున్సిపాలిటీ ఎలా ముందు కొనసాగుతుందని ఆయన ప్రశ్నించారు. సమయపాలన పాటించలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికాలకు తెలియచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైసురా రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీడీవోను పరామర్శించిన అతికారి

సిద్దవటం, డిసెంబరు 28, ప్రభాతవార్త:



రిమ్స్‌లో వైసీపీ ప్రజా ప్రతినిధి దాడిలో శుక్రవారం గాయపడ్డ గాలివీడు ఎంపీడీవో జవహర్‌ఆబును సిద్దవటం గ్రామ నివాసి ఉమ్మడి కడప జిల్లా జనసేన నాయకులు అతికారి కృష్ణ ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ వైసీపీ నాయకులకు అధికారం పోయినా రౌడీయిజం తగ్గలేదని గాయపడ్డ ఎంపీడీవో గతంలో సిద్దవటం ఎంపీడీవోగా విధులు నిర్వహించారని దళిత వ్యక్తిపై దాడి చేయడం నీచమైన చర్య అన్నారు. గాయపడ్డ ఎంపీడీవో త్వరగా కోలుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 21పై సీఎంఓకు ఫిర్యాదు



సిద్దవటం, డిసెంబరు 28, ప్రభాతవార్త:
మండలంలోని సిద్దవటం రెవెన్యూ సర్వే నెంబర్ 21 పొలంలో ముస్లిం మైనార్టీ సోదరులు పండగ పర్వ దినాల్లో ప్రార్థనకు వెళ్లే రహదారి లేకుండా కట్టడాలు కట్టడంపై ముస్లిం మైనార్టీ సోదరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం తెదేపా నాయకులు మాజీ మార్కెట్ ఛైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ ప్లాట్ల బిజినెస్ కోసం పొలాలు చదును చేసి తమ స్వార్థం కోసం వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నారని సర్వే నెంబర్ 410 నుంచి 21 వరకు బండ్ల బాటగా రెవెన్యూ రికార్డుల్లో గుర్తించడం జరిగిందని ఈద్గా మైదానం వెళ్లే రహదారి అడ్డంగా కట్టడాలు తొలగించాలని రెవెన్యూ రికార్డులో రహదారి గుర్తించబడి ఉందని అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రహదారి విషయమై సీఎంఓ ఆఫీస్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## పర్యటనకు తరలి వెళ్లిన కూటమి నేతలు



సిద్దవటం, డిసెంబరు 28, ప్రభాతవార్త:
ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి కూటమి నేతలు 30 వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శనివారం కూటమి నేత రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు మాట్లాడుతూ గతంలో సిద్దవటం మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి గాలివీడు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న జవహర్ బాబు వైసీపీ నేతలు దాడి చేయడం హేయమైన చర్యగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక బాధ్యతగా కడప రిమ్స్‌లో వైద్యం తీసుకుంటున్న అతనికి ఒక భరోసా కల్పించేందుకు రావడం సంతోషకరమని ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తా రామచంద్రయ్య, సుధా మురళీ, గంజి సుబ్బరాయుడు, ఎన్నారై చంద్ర, పి.గంగయ్య, ఆరీఫ్, గౌస్, మహబూబ్ బాషా (బాబీ), విజయ్ తదితరులు పెద్దఎత్తున తరలి వెళ్లారు.

## వైకాపా పోరుబాట హాస్యాస్పదం

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
విద్యుత్ చార్జీల పెంపుపై వైకాపా నాయకుల పోరుబాట హాస్యాస్పదమని టిడిపి నాయకులు నాగూర్‌వలి(సోయాప్‌శీన) ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపుపాపం గత సిఎం జగన్, ఆపార్టీ విధానాలే కారణం అన్నారు. మాజీ సిఎం జగన్ పాపాలు నేడు రాష్ట్రానికి శాపాలుగా మారాయన్నారు. గడిచిన ఐదేళ్ళలో ట్రూఆఫ్ చార్జీల పెరుగుదలకు కర్త, కర్మ, క్రీయ జగనే అన్నారు. విద్యుత్ యూనిట్ రూ.5కే దొరుకుతున్న కమీషన్‌కు కక్కుర్తి పడి యూనిట్ విద్యుత్‌ను రూ.8లకు కొన్నారని విమర్శించారు. గత ప్రభుత్వం అవినీతి అసమర్థత వల్ల విద్యుత్ సంస్థలకు నష్టం వాటిల్లిందన్నారు. విద్యుత్ ఒప్పందాల్లో రూ.కోట్లు అవినీతి జరిగినట్లు ఆమెరికా కోర్టు సైతం తేల్చిన విషయాన్ని గుర్తు చేశారు. వైకాపా చేస్తున్న పోరుబాటు వల్ల ప్రజలు నవ్వుకొంటున్నారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ

పెండ్లిమర్రి, డిసెంబరు 28, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి మరియు మండల వ్యవసాయాధికారి జి.పి. ఓబులేసు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ంరైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే అమ్మాలని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాలలోని స్టాక్ బుక్ రిజిస్టర్లు, బిల్ బుక్‌లు, ఇన్వాయిస్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## గాలివీడు ఎంపిడిఓపై దాడి అమానుషం



రామసముద్రం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
అన్నమయ్యజిల్లా గాలివీడు ఎంపిడిఓ జవహర్‌బాబుపై దాడి చేయడం అమానుషమంటూ వారికి మద్దతుగా శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది నిరసన చేపట్టారు. పరిపాలనా అధికారి గౌస్‌బాషా మాట్లాడుతూ ఎంపిడిఓ దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గౌస్‌బాషా, ఈఓపిఆర్‌డి సుధాకర్‌రెడ్డి, ఏపిఓ గౌరీశంకర్, ఎంఈఓ ఆంజినేయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంబకూరులో రెవెన్యూ సదస్సులు

రామసముద్రం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ నిర్మలాదేవి మాట్లాడుతూ రైతులు తమ భూముఉ పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ అన్నారు. సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన ఈ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించిన పత్రాలు ఇచ్చి నమోదు చేసుకో వాలన్నారు. 42 అర్జీలు వచ్చాయని వీటిని 45రోజుల్లో పరిష్కారానికి చర్యలుచేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వషీం అక్రమ్, మండల సర్వేయర్ నాగరాజు, విఆర్ఓ గౌరీ, సెక్రటరీ రెడ్డిశేఖర్, ఈఓ రమణారెడ్డి, పారెస్టు చిట్టిబాబు, నాయకులు తిప్పన్న, రామమూర్తి, ఆనంద్, నాగరాజుస్వామి, రాజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను అరికట్టాలి



కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను అరికట్టాలని శనివారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట పంచాయితీరాజ్ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి ధర్నా నిర్వహించారు. భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి కార్యాయం ఎదుట నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిడిఓ సూపర్‌డింటెంట్ నాగరాజు, సెక్రటరీలు శేషగిరికుమార్, రామప్పనాయుడు మాట్లాడుతూ అన్నమయ్యజిల్లాలోని గాలివీడు ఎంపిడిఓ జవహర్‌బాబుపై వైసిపి నాయకులు దాడికి పాల్పడిన సంఘటన విధితమే. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించి దాడులను అరికట్టాలంటూ నినాదాలు చేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిరెడ్డిగారిపల్లె సెక్రటరీ రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, పాండు, స్వాతి, ఈజిఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెక్స్ ఇంటలిజెన్స్‌పై అవగాహన సదస్సు

కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో నెక్స్ ఇంటలిజెన్స్‌పై అవగాహన సదస్సు అవగాహన సదస్సు నిర్వహించారు. రెండు రోజులు పాటు నిర్వహించిన వర్క్‌షాపులో తమిళనాడులోని కొయ్యంబత్తూరుకు చెందిన నందాఇన్‌పోటెక్ సిఈఓ టి.విజ్ఞేశ్వర్‌రావు మాట్లాడుతూ అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మేసెంజర్స్, ఇంటిలిజెన్స్ థింక్స్‌పై నిపుణు నేపథ్యంలో ససెన్స్‌లో జరిగాయన్న పరిశ్రమల పరివర్తన అనువర్ధనాలను ప్రత్యేకంగా ఏర్పడడం జరుగుతుందన్నారు. డొమైన్‌లలో రియాలిటిని ఏకీకృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సాధించడం వల్ల వినియోగదారులు అనుభవాలను విప్లవాత్మకంగా ప్రదర్శిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక ఆధారిత యుగంలో అధునాతన పరిజ్ఞానంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణారెడ్డి, ఈఎస్ఈ వసంత శల్యకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీ కొని వృద్దురాలు మృతి

కురబలకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
ముంబై చెన్నై రహదారిలో మండలంలోని అంగళ్ళు బస్‌స్టాప్‌లో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్దురాలు మృతి చెందింది. అంగళ్ళుకు చెందిన చక్కిరమ్మ(90) రోడ్డు దాటుతుండగా మదనపల్లె నుంచి కొత్తకోటవైపు వెలుతున్న ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో మృతి చెందింది. ఈమె అంగళ్ళ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కాలం గడుపుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మహాసభలను విజయవంతం చేయండి

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జనవరి 5, 6, 7,8వ తేదీల్లో కాకినాడలో నిర్వహించే సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడు పిలుపునిచ్చారు. ఈ స్వర్ణోత్సవ సభల్లో భాగంగా పట్టణంలో శనివారం సంబరాలు ఎన్‌జిఓ హోమ్‌వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు యూటిఎఫ్ జెండావిష్కరణ గావించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడం, పోరాటాలకు యూటిఎఫ్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీర్, కార్యదర్శులు పురం వెంకటరమణ, ఆదినారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్ రెహమాన్, రవిప్రకాష్, ఉత్తన్న, సుధాకర్, వివిద మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ మన్మోహన్ సింగ్

ప్రొద్దుటూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



దేశంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన సంస్కరణ రూపంలో భారత దేశ ప్రజలలో చిరస్థాయిగా నిలిచారని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాష కొనియాడారు. శనివారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ చిన్న గ్రామంలో పుట్టి ఉన్నత చదువును అభ్యసించి అంచలంచలుగా ఎదిగి దేశ ప్రధానమంత్రిగా పదవిని అలంకరించడం డాక్టర్ మన్మోహన్ సింగ్ కె దక్కిందన్నారు దేశంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి ప్రపంచంలోనే అగ్రగామిదేశంగా అభివృద్ధి చెందేలా నిర్ణయాలు తీసుకొని దేశ ప్రధానిగా విద్య హక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత ఉపాధి హామీ వంటి చట్టాలను తీసుకొస్తూ భారతదేశ పౌరునికి ఆధార్‌తో గుర్తింపు తెచ్చారని కొనియాడారు మన్మోహన్ సింగ్ భౌతికంగా మనకు దూరమైనా ఆయన ఆశయాలు ఆకాంక్షలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

ప్రొద్దుటూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీరని లోటు అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి అభిప్రాయపడ్డారు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు అంతా ఏకగండంతో డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి పాలకి మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మరియు ఏసీబీ నాగరాజు ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై వైసిపి దాడి అమానుషం

ప్రొద్దుటూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నాయకుల దాడి అమానుషమని దాడి చేసిన వైసిపి నాయకులు ఖచ్చితంగా శిక్షించాలని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత వైసిపి పాలనలో వైసీపీ నాయకుల అరాచకాలు ఆకృత్యాలు ఆగడాలతో విసిగెత్తిన ప్రజలు గత ఎన్నికలలో చిత్తుగా ఓడించినా గద్దెదింపినా నాయకులకు బుద్ధి రాలేదని, వైసీపీ పాలన అంతమొంది ఆరు నెలలు దాటినా వైసీపీ నాయకులు ప్రభుత్వ అధికారులపై, ప్రజలపై దాడులు తగ్గలేదన్నారు. భవిష్యత్తులో మరోసారి ఇలాంటి దాడులు పునరావృత్తమైతే సంకీర్ణ ప్రభుత్వం లో సహించేది లేదు అని ఆయన హెచ్చరించారు. దాడులకు తెగబడ్డ వైసిపి నాయకులపై కఠినంగా వ్యవహరించి తక్షణమే శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాలకట్టకు చెందిన మద్దిలేటి పెన్నానగర్ కు చెందిన సుధాకర్, చిరంజీవి, మల్లి పాల్గొన్నారు.

## కేసు విచారణలో అధికారుల నిర్లక్ష్యం

పీలేరు డిసెంబర్ 28 ప్రభాతవార్త ః



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని భారతీయ బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణికుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని బాస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం, కలకడ మండలం, ఎనుగొండపాళ్యం పంచాయతీ, బండమీద పల్లి ఎస్సీ కాలనీకి చెందిన యాకల రెడ్డెప్పపై అదే గ్రామంలోని అగ్ర కులానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుల దురహంకారంతో దాడి చేసి, తీవ్ర పరుష పదజాలంతో దూషించి, దాడికి పాల్పడిన మహేష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, వీరాంజనేయులు నాయుడులపై ఈనెల 19న కలకడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 10 రోజులు కావస్తున్నా ఇంతవరకు సంబంధిత అధికారులు బాధిత రెడ్డెప్ప కుటుంబాన్ని విచారించకపోవడంలో అధికారుల ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, ముల్లంగి గురవయ్య, మాలమహానాడు నాయకులు జెట్టి దుర్గా ప్రసాద్, తుమ్మల రవి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31వ తేదీనే పింఛన్ల పంపిణీ

అట్లూరు డిసెంబర్ 28 ప్రభాత వార్త :
మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలో డిసెంబర్ 31వ తేదీనే పింఛన్లపంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ కాకుండా డిసెంబర్ 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. కావున పింఛన్దారులందరూ 31వ తేదీ ఇంటి దగ్గర ఉండి పింఛన్ సొమ్ము తీసుకోవాలని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ( పిఎ సిఎస్) సభ్యత్వం కలిగిన రైతులకు సచివాలయ ఉద్యోగులు ఈకేవైసీ చేయడం జరుగుతుంది రైతులు వారికి సహకరించాలని మండల పరిధిలో 1849 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని భాస్కర్ బాబు వారిని కోరారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన డిసెంబర్ 31 చివరి తేదీ

మైదుకూరు,డిసెంబర్ 28, ప్రభాతవార్త:
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం డిసెంబర్ 31 చివరి తేదీన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. ప్రధానమంత్రి పసల్ బీమా యోజన వాతావరణ ప్రమాదాల నుండి కష్టపడి పనిచేసే మన రైతు సోదరులు మరియు సోదరీమణులు ప్రయోజనాలను రక్షించడంలో చాలా ప్రభావంతంగా ఉందని రుజువు చేస్తుంది. కాబట్టి ఈనెల డిసెంబర్ 31 చివరి తేదీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎంపిడిఓపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

నిమ్మనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :
విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపిడిఓ జవహర్‌బాబు ఎంపిపి గది తాళాలు ఇవ్వలేదన్న సాకుతో శుక్రవారం తమ కార్యాలయానికి గడియపెట్టి కూర్చిలోనుంచి ఎంపిడిఓను తన్ని దాడిచేయడం దారుణమని అటువంటివారిని తక్షణమే అరెస్టుచేసి శిక్షించాలని నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది శనివారం బోభన విరామ సమయంలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఏపిఎం మురళి, ఏపిఓ రమేష్, సిసి ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది సికింధర్, నజీర్, ఆషిఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి యుటిఎఫ్



బద్వేల్ అర్బన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త.
ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి యుటిఎఫ్ అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా పేర్కొన్నారు. శనివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల జయప్రదం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రచారజాత బద్వేలు చేరుకుంది. ఈ సందర్భంగా బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల వద్ద జరిగిన సమావేశంలో బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను కాకినాడలో జనవరి 5,6,7 మరియు 8 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని ఉపాధ్యాయులకు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తున్నామన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పాలకులు హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి.శివ ప్రసాద్, కుర్రా చెన్నయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.కృష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, బి.మఠం మండల ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, ఎస్.మస్తాన్ వలి, టి.పవన్ కుమార్, కొండయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.నాగేంద్రబాబు, కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.ఆదిల్, షరీఫ్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ అవిష్కరణ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



శ్రీకృష్ణదేవరాయ కాపుసేవాలయ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను బలిజసంఘం నాయకులు అవిష్కరించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో క్యాలెండర్‌ను అవిష్కరించిన కాపునాయకులు, టౌన్‌బ్యాంకు డెరెక్టర్ ఆకుల కృష్ణమూర్తి, ఆంజనేయకుమార్‌లు మాట్లాడుతూ గత ఏడునెలలుగా శ్రీకృష్ణదేవరాయ కాపుసేవాలయ సొసైటీ వ్యవస్థాపకులు నరసయ్య, పవన్‌కుమార్‌లు రాష్ట్రంలోని అన్ని మండలాల కాపు, బలిజ నాయకులను కలిసి ఏకం చేసే బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమం చేస్తున్న వారిని ప్రతి కాపు కులస్థులు ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాపు నాయకులు సుబ్బారెడ్డి, మురళి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



కుటుంబకలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం మదనపల్లెలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మండలం మూలపల్లికి చెందిన వెంకటాద్రి కుమారుడు శ్రీనివాసులు (32) కొంతకాలంగా మదనపల్లె పట్టణం గజ్జెలకుంటలో ఓ ప్రైవేటు పాఠశాల నివాసం వున్నాడు. అతను, అతని భార్య విజయలక్ష్మిలు ఆదే స్కూల్‌లో పనులు చేస్తున్నారు. కుటుంబవిషయమై భార్యభర్తలు ఘర్షణ పడినట్లు తెలిసింది. దీంతో మనస్థాపం చెందిన శ్రీనివాసులు ఆదే పాఠశాల గదిలో శుక్రవారం అర్థరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం గమనించిన పాఠశాల యాజమాన్యం రెండవ పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ రామచంద్ర ఆదేశాల మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంకు శవపరీక్షలు పూర్తి చేసి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## వైసిపి ఉనికి కోసమే ఆందోళన డ్రామా

### పీలేరు టిడిపి నాయకులు ఆరోపణ



పీలేరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త ః
వైఎస్ఆర్సిపి ఉనికి కోసమే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆందోళన డ్రామా ఆడిస్తున్నారని పీలేరు టిడిపి నాయకులు ఆరోపించారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా 2023, 24 సంవత్సరానికి విద్యుత్ చార్జీలు పెంచడానికి ఇవి తెచ్చుకున్న అనుమతులు కాదా అని ప్రశ్నించారు. వారు చేసిన తప్పును విస్మరించి, దాన్ని కూటమి ప్రభుత్వంపై రుద్దుతూ బురద జల్లడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని టిడిపి శ్రేణులు విమర్శించారు. వైసిపి చేసే ధర్నాలు, నిరసనలకు ప్రజల్లోనే కాదు సొంత పార్టీలో కూడా స్పందన లేదని, కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, మైనార్టీ నాయకుడు డాక్టర్ మల్లెల రెడ్డి బాషా, మాజీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు కోటపల్లి బాబురెడ్డి, బీసీ నాయకులు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర, పసుపులేటి లక్ష్మీకర, వసంతాల రాజ, శ్రీనాథ్ రెడ్డి, ఎల్లల రెడ్డప్ప రడ్డి, కంచు సూరి, నల్లారి రియాజ్ బాషా, షౌకత్ అలీ, రెడ్డి బాషా, చాను, రమాదేవి, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో అన్ని పాఠశాలలు పాల్గొనండి

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 28, ప్రభాతవార్త
నేడు ఏపీ మోడల్ స్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చక్కెరనాయక్ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్లు తెలిపారు ఈ సైన్స్‌వేర్ 28 తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించారని పాఠశాల స్థాయిలో నిర్వహించిన ప్రాజెక్టులను మండల స్థాయిలో నిర్వహించి అత్యుత్తమ ప్రాజెక్టులను జిల్లా స్థాయి సైన్స్ వేరుకు పంపిస్తామని ఈ సైన్స్ పేరుకు ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు పాల్గొనాలని వారు తెలిపారు ఈ సైన్స్‌వేర్ లో 8 9 10 తరగతి విద్యార్థులు పాల్గొనాలని వారు తెలిపారు.

## 31 వ తేదీలోపు అర్జీలు స్వీకరణ

అట్లూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త :



డిసెంబర్ నెల 31 లోగా జరుగుతున్న ఎస్సీ కుల గణనపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు. శనివారం ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఎస్సీలు కుల గణన జరుగుతుందని తెలిపారు. ఈ కుల గణన సర్వేలో పేరు తప్పు పడిన, కులం పేరు తప్పు పడిన అర్జీలను ఆయా సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అర్జీలు విఆర్ఓ లాగిన్ లో ఎంటర్ చేసి ఆర్ఐ కి పంపడం జరుగుతుందని. తర్వాత తాసిల్దార్ కు పంపడం జరుగుతుందని అన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆర్డీవో లాగిన్‌కు కూడా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ అర్జీలపై జనవరి 6వ తేదీ వరకు పరిశీలన చేసి జనవరి 10న ఫైనల్ జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అలాగే సహకార సంఘం బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న రైతులు ఆయా సచివాలయాల సెక్రటరీల వద్ద ఈకేవైసీ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ చేయించుకోవాలన్నారు.

## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు




**చిన్నమండెం డిసెంబర్ 28 ప్రభాతవార్త:**
జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవా ధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, గౌరవ రాయచోటి మండల న్యాయ సేవా సమితి చైర్మన్ కం ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి వారి సూచనల మేరకు శనివారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం ఎంపీడీవో ఆఫీస్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు అయిన నాగేశ్వరరావు, నాగరాజు మాట్లాడుతూ గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల పట్ల క్రూరత్వం, లైంగిక వేధింపులు, అపహరణ, యాసిడ్ దాడి, అత్యాచారం, గ్యాంగ్ రేప్, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, సమాన వేతన చట్టం మరియు ఫ్యాక్టరీల చట్టం, అనైతిక ట్రాఫిక్ చట్టం 1956, మహిళల ఫిర్యాదులను పరిష్కరించడంలో ఎన్సీడబ్ల్యు పాత్ర మరియు విధులు, మహిళల మనోవేదనలను పరిష్కరించడంలో నల్సా యొక్క పాత్ర మరియు విధులు, మానవ అక్రమ రవాణా, వన్‌స్టాప్ సెంటర్ (సఖి), లక్ష్యాలు మరియు అప్లికేషన్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ మరియు రెస్క్యూ సర్వీసెస్, వైద్య సహాయం, పోలీస్ సహాయం, మానసిక సామాజిక మద్దతు లేక కౌన్సిలింగ్, న్యాయ సహాయం లేక కౌన్సిలింగ్, షెల్టర్, స్వధార్ గ్రే (కష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళ కోసం పథకం) లబ్ధిదారులు, ఆర్థిక అక్షరాస్యత మరియు నైపుణ్య అభివృద్ధి పథకాలు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా, చిన్న ఖాతా, అంతర్ నిర్మిత ప్రమాద బీమా తో కూడిన రూపే డెబిట్ కార్డ్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం, బిజినెస్ కరస్పాండెంట్లు లేక బ్యాంకు మిత్రలు, కౌమార బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం, మహిళా కోయిర్ యోజన ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలు, బేటి బచావో బేటి పడావో, లింగ అసమానత, డిజిటల్ గుడ్డి గుడ్డ బోర్డు, ఉడాన్, లక్ష సేరుబారు, కలెక్టర్‌కి క్లాస్, బాల్ క్యాబినెట్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీం, నేషనల్ కమిషన్ ఫర్‌ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్ 7827170170 ఆపదలో ఉన్న మహిళలకు పోలీసు ఆసుపత్రులు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, సైకాలజికల్ కౌనిలర్ల వంటి సంబంధిత అధికారులతో లింక్ చేయడం ద్వారా రిఫరల్ ద్వారా 24X7 ఆన్లైన్ సహాయాన్ని అందించడం ప్రశంగా పెట్టుకుంది., ఉచిత న్యాయ సహాయము, నల్సా యొక్క లీగల్ ఎయిడ్ హెల్ప్‌లైన్ నంబర్ 15100, ఆన్లైన్ మోడ్ ద్వారా న్యాయ సహాయ దరఖాస్తు మొదలగు అంశాలను వివరించారు. చిన్నమండెం ఎంపీడీవో శేకర్ నాయక్, ఏపిఓ మాదవి, ఏపియం రెడ్డెమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## ఎకో పార్క్ అభివృద్ధికి లక్ష 12 వేల చెక్కు



**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**
ప్రొద్దుటూరు పట్టణ శివారులో ఉన్న రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్‌లో 500 మొక్కల పెంపకానికి అయ్యే 1,12,534 రూపాయల డబ్బును చెక్కు రూపంలో ప్రొద్దుటూరు సబ్ డిఎఫ్ఓ దివాకర్ కు ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి అందజేశారు. ఎకో పార్కులో విలేకరులతో సబ్ డిఎఫ్ఓ దివాకర్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించే వ్యక్తిగా డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ఎకో పార్కు అభివృద్ధికి తన వంతుగా మొక్కవోని సంకల్పంతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమని గత సంవత్సరం కూడా 500 మొక్కల పెంచుటకు లక్ష పైగా డబ్బును వెచ్చించి తన గొప్పదనాన్ని చాటుకున్నాడని ఇలా మరికొందరు కూడా ముందుకు రావడానికి స్ఫూర్తిదాయంగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎకో పార్కును రాబోవు 5 సంవత్సరాలలో దట్టమైన అడవిగా అభివృద్ధి చేయాలని కోరిక ఉందని అందులో తాను కూడా భాగస్వామ్యం కావాలనుకున్నానన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎకో పార్కును మన ప్రాంతానికి గొప్ప వరమని గత 17 సంవత్సరాలుగా పార్కు అభివృద్ధి చెందుతున్నదని అందుకు కొనసాగింపుగా తాను కూడా మొక్కల పెంపకం ద్వారా అభివృద్ధిలో పాలుపంచు కుంటున్నందుకు ఆనందంగా ఉందని తద్వారా వందలాది మంది వాకర్స్‌కు మంచి ఆక్సిజన్, ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ హేమాంజలి, సీనియర్ న్యాయవాది దాదా పీర్, వైద్యులు ప్రతాపరెడ్డి, శంకర్ రెడ్డి, సంజయ్,లక్ష్మీకాంత్ రెడ్డి, వన సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 28, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం రామాపురం లక్కిరెడ్డిపల్లె రోడ్డు కళాశాల ఆవరణం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టూ పరిసరాలను కంపచెట్లను ప్లాస్టిక్ కవర్లకు నిప్పు పెట్టారు అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడడం పర్యావరణకే ముప్పు ఉంటుందని వీటిని తగ్గించాలని వాటి బదులు క్లాత్ కవర్లు ఉపయోగించాలన్నారు ప్లాస్టిక్ కవర్ల వల్ల ఎన్నో జంతువులు బలి అవుతున్నాయని ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటకృష్ణారెడ్డి అధ్యాపకులు కళ్యాణి శాంతయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## లోయర్ సాగిలేరు ప్రాజెక్టును పర్యవేక్షించిన డీఈ



**బద్వేలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
నియోజకవర్గంలోని బి కోడూరు మండలం మేకవారిపల్లెలోని లోయర్ సగలేదు బ్రదర్ ప్రాజెక్టును శనివారం డీ ఈ వేణుగోపాల్ రెడ్డి మరియు మేకవారిపల్లి నీటిసంఘం చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి లు పరిశీలించారు. అక్కడినుంచి కాలువమీదుగా వస్తూ కొన్ని దగ్గర్లో నీరు వృధాగా పోతుండడాన్ని వారు గమనించారు. మేకవారి పల్లి, మూలవారిపల్లి, పెద్దుల్లపల్లి చెరువులు నిండి అలుగు పారుతూ నీరు వృధా అవుతున్నట్లు గమనించారు. ఇందుకు పరిష్కారంగా గేట్లు మూసివేయడం జరిగింది. కొన్ని దగ్గర గేట్లు లేకపోవడం వలన ఇంకా కొంచెం నీరు వృధాగా పోతుందని, దానివలన బద్వేల్ చెరువుకు చేరవలసిన నీరు చేరడంలేదనే గుర్తించారు. నీటి వృధాను అడ్డుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని వెంకటసుబ్బారెడ్డి డీ ఈ ని కోరారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నీరు వృధాగా పోవడానికి కారణం గత ప్రభుత్వ అసంబద్ధ చర్యలేనని తెలిపారు. అలాగే నీటి సంఘలను నిర్వీర్యం చేయడం, కాలువ మరమ్మత్తులకు నిధులు కేటాయించకపోవడం తదితర కారణాలుగా పేర్కొన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నాయకత్వంలో, యువనాయకుడు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి వాటికి చెక్ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

**గోపవరం, డిసెంబర్ 28 , ప్రభాతవార్త**



మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మార్గశిర మాసం ఆరంభం నాల్గవ చివరి శనివారం, శని త్రయోదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక తైలాభిషేకం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామి వారు నిజరూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. నిజరూపం లో స్వామి వారిని దర్శించుకోవడం వలన పీడ, పీడ, గ్రహ దోషాలు తొలగిపోయి, అనారోగ్య సమస్యలు, ఋణ బాధలు, దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శని త్రయోదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన మనకు ఎంతో మేలు జరుగుతుందని స్వామి వారు తెలియజేశారు. తదనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అన్నదాన కార్యక్రమంకు మడకలవారి పల్లె గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపరవేత్త కొండ్రెడ్డి జయసుబ్బరెడ్డి, సతీమణి అరుణలు సహకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.



## ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు



**మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**
పట్టణంలో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 2, 3, 8, 10, 32, 34 వార్డుల్లో చైర్‌పర్సన్ మనూజారెడ్డితో కలసి ఎమ్మెల్యే రూ.96 లక్షలతో సిసిరోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వార్డుల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ప్రజల విన్నపం మేరకు వార్డుల్లో సిసిరోడ్లు, మురుగునీటి కాలువ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్దే ప్రధాన లక్ష్యం అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పనులన్నీ నాణ్యతగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాన్నారు. ప్రతి వార్డులోనూ ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, డిఈ శ్రావణి, కౌన్సిలర్లు శివయ్య, కరీముల్లా, నాగార్జున, నాయకులు ఎర్రబల్లి వెంకటరణారెడ్డి, పురుషోత్తం, రఘుపతినాయుడు, మల్లికార్జున, శ్రీనివాసులు, మోడెం సిద్దప్ప, గురునాథ్‌యాదవ్, జీవి.నాయుడులు,జేసిబి మదు, వేణు, వెంకటేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో రాజన్న కవి రచనల సంపుటి ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**



విజయవాడలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో శనివారం ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ ఎం ప్రభాకర్ 3వ వేదికలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా కవి, రచయిత, గాయకుడు దివంగత సగబాల రాజన్న కవి రచనల సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్, హోసూరు పార్లమెంటు సభ్యుడు గోపీనాథ్, ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి చక్రధర్లకు ఆ పుస్తక ప్రతులను అందజేసారు. ఇది ప్రొద్దుటూరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు డాక్టర్ జ్యోష్యుల కృష్ణ బాబు, డాక్టర్ రంగాచార్యులు, సూర్యలక్ష్మి, రాణి ప్రసాద్, ఎమ్మెస్ ఆచార్య ప్రొద్దుటూరుకి గర్వకారణం అని పేర్కొన్నారు.

## కమ్ముకున్న పొగ మంచు

**తొండూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :**



తొండూరు మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఉదయం పొగ మంచు రోడ్డును, పొలాలను కమ్మేసింది ఈ పొగ మంచు వల్ల రహదారిలో వెళ్లే బస్సులు టూవీలర్ వాహనదారులు ఎంతో ఇబ్బందితో వాహనాలను జాగ్రత్తగా వెళ్ళవలసి వచ్చింది ఎదురుగా వచ్చే వాహనం ఏదో తెలియని స్థితిలో ఉన్నామని వాహనదారులు వాపోయారు. ఈ పొగ మంచు వల్ల రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేక ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వాహనాలు నడిపారు ప్రమాదాలు జరుగుతాయని ఎంతో జాగ్రత్తగా వాహనాలను నడపవలసి వచ్చింది. అంతేకాకుండా రైతులను కూడా వారి చీని పొలాల చెట్లు కాయలపై మంగు వచ్చి కాయలు మసికాయలుగా రంగుమారి రైతులకు నష్టాన్ని మిగిల్చి ఇబ్బంది పెడుతుంది అని ఇటు రైతులు అటు వాహనదారులు తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే మన లక్ష్యం



**కాశినాయన, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవిడ్ కుమార్ స్వామి, బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ దేవిడ్ రాజు ఆధ్వర్యంలో డాక్టర్ వద్దమాను శ్రీనివాస కుమార్ సహకారంతో నూతనంగా కళాశాలలో సిద్ధమైన కళావేదికను మరియు క్యాంటీన్‌ను రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవిడ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణారావు లు ప్రారంభించారు. అనంతరం కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించిన తర్వాత కళాశాల సిబ్బందితోనూ, విద్యార్థులతోనూ, పూర్వ విద్యార్థుల సమితితోనూ, సీపీడిసి సభ్యులతోనూ సమావేశమై కళాశాల అభివృద్ధికి చేపట్టవలసిన అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమ అనంతరం వారి రువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డు సొగసు చూడతరమా



**కలికిరి, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లి గ్రామంలోని మెయిన్ రోడ్డు గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఎర్రదొడ్డిపల్లె గ్రామం నుంచి మహల్ ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లే రోడ్డు మార్గంలో గుంతలు పడి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పల్లె పండగ కార్యక్రమంలో గ్రామీణ రోడ్లకు మరమ్మతులు చేయాలని అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ అధికారులు, పాలకులు ఇలాంటి రోడ్లపై దృష్టి పెట్టకపోవడం అధికారుల పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం గుంతలకు మట్టి తోలి పూడ్చాలని స్థానిక సర్పంచ్‌కు గ్రామస్థులు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ రోడ్డులోని గుంతలకు కనీసం మట్టితో అయినా పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## డిప్యూటి సిఎంను కలిసిన ఎమ్మెల్యే

**మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**



డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌ను శనివారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కలిశారు. జిల్లాలోని గాలివీడు ఎంపిడిఓ కార్యాలయానికి విచ్చేసిన ఉప ఉముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే కలసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎంపిడిఓ జరిగిన దాడిపట్ల స్పందించి కార్యాలయాన్ని పరిశీలించి దాడి జరిగిన వివరాలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి గాలివీడుకు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్య తనయుడు గుండెపోటుతో మరణం




**రాజంపేట అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య తనయుడు చెన్నం శెట్టి విష్ణు స్వరూప్ గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. శనివారం మధ్యాహ్నం చాతిలో నొప్పి ఉందని చెప్పడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించారు. విష్ణు నాడి పరిశీలించిన అపోలో వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. కుమారుడి మరణంతో షాక్ కు గురై శ్రీరామచంద్రయ్య తీవ్రంగా విలపించారు. రామచంద్రయ్య తనయుడు మృతి తెలుసుకున్న సినీనటుడు చిరంజీవి వెంటనే ఆయన నివాసానికి వెళ్లి ఓదార్చరు. విష్ణు స్వరూప్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రామచంద్రయ్యకు రాజంపేట నియోజకవర్గంతో విడదీయరాని సంబంధం ఉంది. విష్ణు స్వరూప్ మృతి పట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రాజు ,అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం, మాజీ కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకటరసయ్య, ఆడిసి మాజీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాజంపేట సీనియర్ న్యాయవాది సింగంశెట్టి రవీంద్ర సంతాపం వ్యక్తం చేశారు.

## తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

**: వైసీపీ తీరు దొంగే...దొంగ అన్న చందంగా ఉంది**

**: నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త రితేష్**

**బద్వేలు,డిసెంబర్ 28,ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచారంటూ వైసీపీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త రితేష్ కుమారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైతే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన వేసిందో అదే ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై ఆ నెపం నెట్టివేయడం చూస్తుంటే దొంగే...ఇతరులను దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసీపీకే దక్కుతుందని, మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడిచేసి ధ్వంసం చేసిన జగన్, చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడంవలన 7వేల మెగావాట్లు తక్కువ రేట్లు ఇచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందని, అలాకాక వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10వేల మెగావాట్ల ప్లాంటును ఈ పాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారన్నారు. దీని వలన రాయలసీమ, ప్రకాశం జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా దక్కేవన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వలన రూ.4.737కోట్ల మేర నష్టం జరిగిందని, విజయసాయిరెడ్డి నాసిరకం బొగ్గును సరఫరా చేయడంతో జెన్ కో విద్యుత్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయిందన్నారు.అలాగే సెకీ ఒప్పందంలో జగన్ రూ.1750కోట్లు లంచాలు తీసుకున్నట్లు అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందనే విషయం ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు.ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3850కోట్లు మొత్తం 30ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు పడ్డాయని,ఇలా జగన్ విద్యుత్ చార్జీలు పెంచి ఆయన ధర్నాలు యాడం ప్రజలను మోసగించేడడమేనన్నారు.

నేడు రాష్ట్రంలో 20వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో నిర్మించినవేనని, దీని కారణంగానే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. అంతేగాక ఎస్సీ, ఎస్టీల, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎంపీడీవోపై దాడి చేయడం హేయమైన చర్య

**కలికిరి, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై వైకాపా నాయకుడైన సుదర్శన్‌రెడ్డి తన అనుచరులతో దాడి చేయడం హేయమైన చర్య అని కలికిరి మండలం ఎంపీడీవో భానుమూర్తిరావు, సిబ్బంది ఖండించి నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఉద్యోగులకు భద్రత కల్పించాలని వారఉ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీవోపై జరిగిన దాడిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి ఎంపీడీవోను పరామర్శించడం ఎంపీడీవోపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటన చేయడం అధికారులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలికిరి ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేంద్రబాబు, ఏపీవో సుజాత, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శనిత్రయోదశికి భక్తులతో కిటకిట



**రామసముద్రం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో వెలసిన శనేశ్వర్‌స్వామికి శనిత్రయోదశి రోజున ఉదయం స్వామివారికి ఆలయం శుద్దిచేసి అభిషేకాఉ పంచామృతాభిషేకాఉ పూజారి నాగార్జున నిర్వహించారు. స్వామికి పుష్పాలతో అలంకరణ చేశారు. దేవునికి నువ్వుఉ, నూనె, నల్లని వస్త్రం, బెల్లం, నల్లనువ్వులు కలిపి పుష్పాతో పూజలు చేశారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా దేవికళ్యాణ ఆహ్వాన కరపత్రాల విడుదల

**రాజంపేట, డిసెంబర్,28, ప్రభాత వార్త**
వచ్చే ఏడాది జనవరి 5నజరిగే మూడవ శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మి దేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను శనివారం విడుదల చేశారు.రాజంపేట శ్రీ తిరుప్పావై భక్త సేవాసమితి సభ్యులు నందలూరు స్వామినాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఆహ్వాన పత్రిక లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాస సంధర్భంగా ప్రతి ఏటా నిర్వహించే విధంగానే మూడవ ఏటా జనవరి 5న రాజంపేట మన్నూర్ వద్ద ఉన్న తోట కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందనీప్రతి కుటుంబ సభ్యులు సతీసమేతంగా కళ్యాణోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికల ద్వార తెలియజేస్తున్నామన్నారు.



## దివ్యాంగులకు వరం ఎస్ఏఎస్ పథకం

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వ పథకమైన ఎస్ఎస్ దివ్యాంగులకు వరం లాంటిదని ఎస్సీ కార్పొరేషన్ ఎస్టిడి డైరెక్టర్ వి. బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక మన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మార్కు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. 331 మంది లబ్ధిదారులకు 54.75 లక్షల విలువైన 571 సహాయక పరికరాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. అందరూ లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పరికరాలతో సంతోషంగా సురక్షితంగా ఇళ్లకు బయలుదేరారు. ఈ కార్యక్రమం లో మన్నూరు హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రమీల, రాజంపేట పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్,పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు సుబ్బ నరసారెడ్డి, రాజంపేట సంఘ ఉపాధ్యక్షులు ఖాధర్ భాష, సెక్రటరీ వెంకటప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

